
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
ఆదివారం 30 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 299 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా....

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం
- దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
- కరీంనగర్ లో బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులు
- న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ

కరీంనగర్ వెలుతురు మార్చి 29: భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు





సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు.
శనివారం రోజున కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ 2 లో..



2 లో..

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ వెలుతురు మార్చి 29: రాష్ట్ర ప్రజానీకం, ఉమ్మడి వరంగల్

## ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- కుట్టు మిషన్లు మీ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



వెలుతురు,హుస్నాబాద్, మార్చి 29

హుస్నాబాద్ లో ముస్లిం సోదరీమణులకు శనివారం నాడు కుట్టు మిషన్ ల పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ లో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేయడం పట్ల సంతోషం గా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,మీరు ప్రభుత్వం ఇస్తున్న ఈ కుట్టు మిషన్లు మీ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలన్నారు ,ప్రభుత్వం ఇస్తుందని అవసరం లేకున్న తీసుకొని దానిని వృదా చేయవద్దనీ సూచించారు,దీనిని మీ కుటుంబా ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవడానికి ఉపాధి కల్పనలు ఉపయోగించుకోవాలన్నారు, ఎంతమందికైన కుట్టు మిషన్‌లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ కు అందరికీ అందేలా చూడాలనీ పొన్నం ప్రభాకర్ కోరారు,రాజీవ్ యువ వికాసం ద్వారా 50వేల రూపాయల 2 లో..

## హైదరాబాద్ లో లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

- రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29బీ హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం 2 లో..



## పిడుగుపాటు మృతులకు రూ. 6 లక్షల చొప్పున నష్టపరిహారం

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2 లో..

## తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు.

- రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ



2 లో..

## హిమాచల్ ప్రదేశ్ తో రెండు జల విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందలు

- ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29: తెలంగాణకు గర్వకారణమైన క్షణం శనివారం రోజున సెలి (400MW) & మియార్ (120MW) అనే రెండు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం హిమాచల్ ప్రదేశ్‌తో మేము ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసామనీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,ఈ భాగస్వామ్యం పరిశుభ్రమైన, నమ్మదగిన శక్తికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంద నీ ఆయన ఆకాంక్షించారు,మరియు తెలంగాణకు దీర్ఘకాలిక విద్యుత్ భద్రతను నిర్ధారిస్తుందన్నారు హిమాచల్ ప్రదేశ్ యొక్క గొప్ప జలవిద్యుత్ సామర్థ్యాన్ని 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలుమంత్రి కొండా సురేఖ

వాసులకు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని సురేఖ పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు.

## ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

నుండి 4 లక్షల వరకు ఈ పథకం లబ్ధి పొందవచ్చునని ఆయన తెలిపారు,50వేల రుణం తీసుకున్న వారు పూర్తిగా మాఫీ ఉంటుంది.నాలుగు లక్షల రుణం తీసుకున్న వారికి 70% మాఫీ జరిగే అవకాశం ఉందనీ ఆయన తెలిపారు రాజీవ్ యువ వికాసం పథకం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు ఇది ఉపయోగపడుతుంది. హుస్నాబాద్ నియోజవర్గ ప్రజలకు రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాం నేను మీ శాసన సభ్యుడిని మీకు అండగా ఉంటా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,హుస్నాబాద్ ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నాం.ప్రైవేట్ లో చికిత్స తీసుకున్న వారికి సిఎంఆర్ ఎఫ్ అందిస్తున్నామనీ ఆయన చెప్పారు రంజాన్ నెల కాలంలో నెల రోజుల పాటు మీరంతా దీక్షలు చేశారు. అందరికీ దేవుడి దయ వల్ల అంత మంచి జరగాలనీ అందరూ బాగుండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రంజన్ శుభాకాంక్షలు తెలియజేశారు

## హైదరాబాద్ లో లింక్ రోడ్ల
# నిర్మాణాలు చేపట్టాలి

ఉండాలని సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు.అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలు, విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు.ఈ సమీక్షలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు మృతులకు రూ. 6 లక్షల చొప్పున నష్టపరిహారం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గత ఐదేళ్లలో పిడుగుపాటు, అగ్నిప్రమాదాల కారణంగా మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని విడుదల చేసింది. ఈమేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం పంపించి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా విపత్తు నిర్వహణ విభాగం ఆదేశాలు జారీ చేసింది. పిడుగు పాటుతో మృతి చెందిన వారి ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల రూపాయిల చొప్పున , అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఈ పరిహారం త్వరిత గతిన అందించాలని మంత్రి ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరుగురికి, నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆరుగురికి, కొమరం భీమ్ జిల్లాలో నలుగురికి, హనుమకొండ జిల్లాలో ముగ్గురికి, నారాయణపేట్, జోగులాంబ, మెహబూబాబాద్ , మెదక్ జిల్లాలో ఇద్దరికి రాజన్న సిరిసిల్ల జిల్లా, జనగాం, యాదాద్రి, పెద్దపల్లి.వరంగల్ , ఆదిలాబాద్, జగిత్యాల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, కామారెడ్డి, నిర్మల్ , సూర్యాపేట జిల్లాలలో ఒక్కొక్కరికి ఈ నష్టపరిహారం మంజూరైంది. అదేవిధంగా హైదరాబాద్ లోని రెడ్ హిల్స్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో అశువులు బాసిన పదిమంది కుటుంబాలకు మనిషికి రూ. 4 లక్షల చొప్పున 40 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదేగాక హైదరాబాద్‌లోని రుబీహోటల్ అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన 8 మంది కుటుంబాలకు రూ. 32 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది.

## తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం తెలుగు ప్రజలందరూ దయ, కరుణ, పరస్పర శ్రేయస్సు ను కలిగి ఉండాలన్నారు. అలాగే, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సామాజికంగా, ఆర్థికంగా, శాంతి సౌభాగ్యాలతో, సమృద్ధి వర్షాలతో, పాడి పంటలతో ప్రజలందరికీ శుభం కలిగి అందరి జీవితాలలో ఆనందం విరిజిల్లాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ భగవంతున్ని కోరుకున్నారు. ఉగాది పండుగ మన అందరి జీవితాలలో ఆనందాన్ని, శాంతిని కలగజేయాలని, ఈ విశ్వావసు నామ సందర్భంగా (ఉగాది) శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.

## హిమాచల్ ప్రదేశ్ తో రెండు జల విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందలు

ఉపయోగించడం ద్వారా, తెలంగాణ రాష్ట్రం క్లీన్ & గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 వైపు ముందుకు సాగుతున్నామనీ భట్టి విక్రమార్క పేర్కొన్నారు . ఈ సహకారానికి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు జీ మరియు ఎచపీ ప్రభుత్వానికి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు, మేము పచ్చని భవిష్యత్తుకు శక్తినిస్తామ నీ అలాగే హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు, రాబోయో రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంతో అనేక అంశాలపై చర్చించామని అన్నారు,




# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...

ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..

వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం.

ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.

వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది.

## కొడంగల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29:**

రంజాన్ పండుగను పురస్కరించుకుని శని వారం నాడు కొడంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక మతపెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థనలు నిర్వహించారు.

ముఖ్యమంత్రి ముస్లిం సోదర సోదరీమణులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం ప్రముఖులు , అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## హుస్నాబాద్ మున్సిపల్ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు.

### రాష్ట్రమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోరకు రూ.10 కోట్లు నిధులు మంజూరు కు కృషి చేసిన రాష్ట్రమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోరకు...

1)..సిద్దిపేట రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల నుండి పెట్రోల్ పంప్ వరకు సెంట్రల్ లైటింగ్ ప్లాంటేషన్ కొరకు రూ. 1 కోటి.

2) మల్లె చెట్టు చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ డివైడర్ల కొరకు రూ. 5 కోట్లు.

3) పల్లె చెరువు ( కొత్త చెరువు) సుందరీకరణ కొరకు రూ. 2 కోట్లు.

4) హుస్నాబాద్ మున్సిపల్ స్వాగత తోరణాల ఏర్పాటు కొరకు రూ. 1 కోటి 20 లక్షలు..

5) నూతన జంక్షన్ ల అభివృద్ధి, సుందరీకరణ కొరకు రూ. 80 లక్షలు..



## శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

- **ఇన్నోవాను ఢీకొన్న ఆర్టీసి బస్సు**
- **ప్రమాదంలో మహారాష్ట్ర ఐపిఎస్ అధికారి మృతి**

**నాగర్ కర్నూల్,మార్చి29( వెలుతురు):**

నల్లమల్లలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.అమ్రబాద్ మండలంలోని పగవరపల్లి-దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాతరే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాతరే తోడల్లుడు భగవత్ ఖొడాకేగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాతరే మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అని తెలుస్తోంది. ట్రైనింగ్ కోసమని హైదరాబాద్ వచ్చిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్.. శ్రీశైలం వెళ్తుండగా ఘోర ప్రమాదం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం వెళ్లే దారిలో ఘాట్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో డీసీపీతో పాటు- మరో మరో వ్యక్తి చనిపోయిన ఘటన తీవ్ర విషాదానికి గురిచేసింది. త్వరలో డీజీపీగా ప్రమోషన్ పొందే ముందు చనిపోవడం కుటుంబ సభ్యులను, డిపార్ట్ మెంట్ ను విషాదంలో




ముంచేసింది. మహారాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ సుధాకర్ పథారే మిడ్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వచ్చారు. శ్రీశైలం సందర్శించేందుకు బంధువుతో కలిసి ఇన్నోవాలో వెళ్తున్న క్రమంలో సడెన్ యాక్సిడెంట్ జరిగింది. నల్లమల్ల మార్గంలో దోమలపెంట సమీపంలో ఘాట్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ఆర్టీసీ బస్, ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సుధాకర్ పథారే.. ముంబైలో విధులు నిర్వర్తిస్తున్నారు. వరుసకు సోదరుడైన భగవత్ కొడాకేతో కలిసి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో శ్రీశైలం దర్శనం కోసం వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కల్వకుర్తి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు డాక్టర్లు. డీసీపీ తలకు తీవ్ర గాయాలు కావడంతో అంతర్గతంగా రక్తస్రావం అయ్యింది, మరో వ్యక్తికి కాలు విరగడంతో పాటు- బాడీలో పెద్ద గాయాలు కావడంతో ఇద్దరూ చనిపోయినట్లు- డాక్టర్లు చెప్పారు. పోస్ట్ మార్టం జరుగుతుందని, ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు- నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఇద్దరూ సీట్ బెల్ట్ పెట్టుకోలేదని చెప్పారు. డీసీపీ మరణవార్త తమను తీవ్రంగా కలచివేసిందని ముంబై పోలీసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుధాకర్ పథారే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ అని.. ముంబై పోర్ట్ జోన్, నవీ ముంబై ప్రాంతాలలో ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. డిపార్ట్ మెట్ తరఫున, సహ ఉద్యోగులుగా, స్నేహితులుగా ఆయన కుటు-ంబ సభ్యలకు సానుభూతి ప్రకటిస్తున్నట్లు- ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

### ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ,మార్చి29( వెలుతురు):**

ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు





వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

# మతసామరస్యానికి ప్రతీక మన తెలంగాణ

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
- రంజాన్ చాలా గొప్ప పండుగ
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**వరంగల్ వెలుతురు మార్చి 29:**
మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అటవీ పర్యావరణం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురలీధర్ రావు, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాల్గొన్నారు. ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని



మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలని చెప్పారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని అన్నారు.



# పల్లె రవిని పరామర్శించిన సీపీఐ నేత పల్లా, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29:**
ఇటీవల కాలికి గాయమై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ (TGTCFC ) మాజీ చైర్మన్, బీఆర్ ఎస్ నాయకుడు పల్లె రవి కుమార్ గౌ డ్ ని పరామర్శించిన భారత కమ్యూనిస్టు పార్టీ (CPI) రాష్ట్ర సహాయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి నూతనంగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెలికంటి సతియం యాదవ్ తదితరులు,శనివారం నాడు సరూర్ నగర్ లో గల రవి కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ఉండాలని కాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘాల జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ,తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ ,బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ చెర్కు లింగం గౌడ్, బీఆర్ ఎస్ నాయకులు రావుల వెంకటేష్ గౌడ్ , లవకుమార్, ఈదులకంటి సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికై ఇంటికి వచ్చిన నెలికంటి సత్యం యాదవ్ ను చందూరు మాజీ ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ తో పాటు సుర్వీ యాదయ్య గౌడ్ లు శాలువా కప్పి, పూలబోకేతో సన్మానించారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ వెలుతురు మార్చి 29:**
హిందూ బంధువులందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఉగాది పచ్చడి మాదిరిగా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు వంటి షడ్రుచుల కలయిక జీవితం. విశ్వావసు నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు వెల్లివిరియాలి. ప్రతి ఇంట్లో నిత్య వసంతాలు పూయాలి. సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ఆర్థిక ప్రగతిలో భారత దేశాన్ని అగ్రస్థానంలోకి తీసుకెళ్లేందుకు ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా.

# కొడంగల్ బాలాజీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం రేవంత్





( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29బీ**
శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి (కొడంగల్ బాలాజీ) వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పట్టువస్త్రాలను సీఎం సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ,అర్చకులు సీఎంకు ఆశీర్వచనాలు అందించగా ఆలయ అధికారులు సీఎంకు ఘన స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# రేవంత్ సర్కార్-గల్ఫ్ భరోసా డాక్యుమెంటరీ నీ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29బీ**
ప్రవాసీ మిత్ర సంస్థ “రేవంత్ సర్కారు – గల్ఫ్ భరోసా” పేరుతో రూపొందించిన డాక్యుమెంటరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శని వారం నాడు ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ , ప్రవాసీ మిత్ర ప్రతినిధులు మంద భీమ్ రెడ్డి , పి. సునీల్ కుమార్ రెడ్డి , చెన్నమనేని శ్రీనివాసరావు తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.




# సంపాదకీయం..

## విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాద్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాద్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాద్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాద్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

# ఆదిత్యహృదయ పఠనం ఆరోగ్యకరం

- పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి

**యాదగిరిగుట్ట,మార్చి29( వెలుతురు):**



ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం. నిత్యం అనుష్ఠానం చేసుకొనేటప్పుడూ దేశ, కాల సంకీర్తన అనే సంప్రదాయం ఉంది. ఆ సమయంలో మనం ఉన్న ప్రాంతం; అక్కడి నది, పర్వతాల ప్రస్తావన; దేశ సంకీర్తన; ఆనాటి తిథి, వార, నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వావసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామరావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు. తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు. వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరించడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదేవతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భు ధ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. సంవత్సరం, పగలు, రాత్రి, పక్షం, మాసం, అయనం, యుగం, కల్పం... వీటన్నింటికీ పేర్లు, లక్షణాలు ఉన్నాయి. వీటి పరిజ్ఞానమే సంస్కృతి సంబంధ వారసత్వంగా భారతీయులందరి కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనలో ఉగాది ఒక మధుర ఘట్టం. పంచాంగ శ్రవణ అనంతరం ఉగాది పచ్చడిని నివేదించి, ప్రసాదంగా స్వీకరించడం విధి. వేప పూత, మామిడి, బెల్లం దీని ప్రధాన ద్రవ్యాలు అని శాస్త్రం చెబుతోంది. కాలం ఎటువంటివాటిని సూచిం చినా సంకల్ప బలం, సత్కర్మ ఆచరణ, సద్భావనతో సవరించుకోగలం అనే చక్కటి విషయాన్ని పలు ధార్మిక, జ్యోతిష గ్రంథాలు చెబుతున్నాయి.

# ఉగాది పచ్చడిలో ఔషధ గుణాలు

## షడ్రుచుల్లో ఔషధ ప్రభావం

**తిరుమల,మార్చి29( వెలుతురు):**



ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్య పరిరక్షణకు ఉపయుక్తమయ్యే దివ్య ఔషధాలే. ఉగాది అనగానే పచ్చడి గుర్తుకు రావటం అతి సహజం. ఈ పచ్చడిలో ఉండే షడ్రుచులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అలాగే ఔషధ గుణాలూ ఉన్నాయి. ఉగాది పచ్చడి సేవనం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్మకం. ఉగాది రోజు మనం తినే ఆహారంలో షడ్రుచులు ఉంటాయి. వీటిలో ఏది లేకున్నా ఉగాది పచ్చడి సంపూర్ణం కాదు. ఆరోగ్యం పరిపుష్టం కోసమే ఇలా పెట్టారని పెద్దలు ఏనాడో చెప్పారు. మనశరీరం ఓ పద్ధతి ప్రకారం నిర్మితమై ఉంటుంది. అందుకే ఈ రుచులను సమపాళ్లల్లో ఎల్లవేళలా తీసుకోవచ్చు. శరీర అవయవాలు పనిచేయాలంటే దానికి తగ్గట్లుగా అవసరమైన ఆహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే పండగల రోజు అయినా వీటిని ఖచ్చింతంగా ఇవ్వాలని పెద్దలు నిర్ణయించి పెట్టారు. ఆరోగ్యానికి హాని కలిగించే సూక్ష్మ క్రిములను సంహరించే శక్తి వేపపూతకి ఉందని అందరికీ తెలిసిన విషయమే. ఉగాది ఆరోగ్యకరమైన పండగానే చెప్పుకోవాలి. శక్తి పెరుగుతుందని అంటున్నారు. అంటే కష్టం వచ్చినా, సుఖం వచ్చినా సమానంగా స్వీకరించాలనే చక్కటి సూచన చేస్తూ మన పెద్దలు ఈ పచ్చడిని ప్రసాదంగా స్వీకరించే అలవాటును పెట్టారు. అయితే ఉగాది రోజు వీటన్నిటిని మిశ్రనమంగా పచ్చడి చేసుకుని తీసుకోడం ఆచారంగా వస్తోంది. ఉగాది రోజు చేసుకునే వంటకాలు, పచ్చడి వెనక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో అన్నీ ఆరోగ్య లక్షణాలు ఉంటాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపుల మేళవింపుతో చేసే ఈ పచ్చడి అందించే రుచుల్లో దాగివున్న ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని వైద్యులు సూత్రీకరిస్తారు. ఈ పచ్చడి కోసం నోరూరని తెలుగువారు ఉండరు. ఆయుర్వేదం ప్రకారం షడ్రుచులు మధుర, ఆమ్ల, లవణ, ఉప్పు, కటు, తిక్త రసాలు. మధుర రసం అంటే తీపి కూడా శరీరానికి అవసరం. ఇది వాతాన్ని తగ్గిస్తుంది, అవయవాలకు శక్తినిస్తుంది. శరీరానికి బలం, వర్ణం ఇస్తుంది. పైత్యం, దప్పికలను తగ్గిస్తుంది. చర్మానికి, కంఠానికి మృదుత్వాన్నిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు తద్వారా బరువును పెంచు తుంది. అధిక నిద్రకు దారితీస్తుంది. చర్మ సమస్యలు, క్రిములు పెరుగుతాయి. కఫాన్ని పెంచుతుంది. ఆమ్ల రసం అంటే పులుపు నోటిలో లాలాజలాన్ని పెంచుతుంది. ఆహారానికి రుచిని, శరీర పుష్టిని ఇస్తుంది. వాత, కఫాలను తగ్గిస్తుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసికోల్లాసాన్ని ఇస్తుంది. లవణ రసం చాలా తక్కువ ప్రమాణంలో తీసుకోవాలి. కణజాల పనితీరుకు లవణం అవసరం. జ్వరం, వడదెబ్బలు రాకుండా నివారిస్తుంది. వచ్చినప్పుడు లవణరసం ఉన్న పదార్థాలను తీసుకుంటే నీటిశాతం సమతుల్యం అవుతుంది. ఆహారం త్వరగా అరిగేటట్లు చేస్తుంది. విసర్జన సక్రమంగా ఉండేట్లు చేస్తుంది. దీన్ని మోతాదు మించి తీసుకుంటే గుండె, కిడ్నీలకు ప్రమాదం. ఉప్పు కఫాన్ని బయటకు పంపుతుంది. ఎక్కువైతే చర్మం, వెంట్రుకలు, దంతాలకు హాని చేస్తుంది. కారం శరీరంలోని కణాలను ఉద్రేకపరిచి, వేడిని పెంచుతుంది. మంటను పుట్టిస్తుంది. నోటిని పొడిబారేలా చేస్తుంది. ముక్కు, కళ్ల నుంచి స్రావాలను పుట్టిస్తుంది. అలసట, వాపు, శరీర వృద్ధిని తగ్గిస్తుంది. చెమటను శరీరంలోని కఫాన్ని తగ్గిస్తుంది. అధికంగా తీసుకుంటే వాపు, మంట, పోటును కలిగిస్తుంది. శుక్రహరం, దౌర్బల్యం. శరీర కాంతి తగ్గుతుంది. అందుకే కారం మితంగా వాడాలంటారు. చేదు ప్రధానంగా షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇది మనసు, నాలుకలకు అయిష్టతను కలిగించినప్పటికీ శరీరానికి మేలు చేస్తుంది. నాలుకకు రుచిని పుట్టిస్తుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. చర్మవ్యాధులను నివారిస్తుంది. గ్రంథుల స్రావాలను పెంచుతుంది.


# వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది

## ద్రావిడుల నుంచి మారాఠీలకు చేరిక

**బాసర,మార్చి29( వెలుతురు):**







భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది. ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్' గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతే గాకుండా ప్రతి పండగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది. వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్స రానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది.. నాటి ఋషులు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్రమాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాద్యమి అశ్వని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభ మైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతఃకాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి.ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగాఉంటుంది. ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం. అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి.ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చలో ఢిల్లీ

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**
తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును యధావిధిగా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం చేయాలని 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.నేడు అమరవీరుల స్తూపం వద్ద చలో ఢిల్లీకి సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసి ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వంపై బీసీలు ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ రెండో తేదీన వేలాది మందితో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.దేశ వ్యాప్తంగా జన గణన లో కుల గణన చేపట్టాలని, తెలంగాణలో అసెంబ్లీలో విద్యా ఉద్యోగాల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని ఈ 42 శాతం అమలు చేయాలని డిమాండ్ తో చరిత్రలో ఎన్నడూ చేయని విదంగా ప్రత్యేక రైలులో రాజకీయాలకు అతీతంగా అన్ని కులాల నుంచి ఢిల్లీకి తరలి వెళ్లి చరిత్ర సృష్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు అంబేద్కర్ యువ యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎర్రబెల్లి దుర్గయ్య ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ పి వి నాయుడు నక్క నాగరాజు దోనేటి శేఖర్ కవిత తదితరులు పాల్గొన్నారు

## సహజ వనరులను కాపాడాలి



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 29:**
రంగారెడ్డి జిల్లా ఎల్.బి. నగర్, కనకదుర్గ మహిళా సమాఖ్య అధ్వర్యంలో సహజ వనరులను కాపాడే బాధ్యతగా అందరు భాగస్వాములు కావాలని కార్యక్రమాన్ని నిర్వహించారు, సహజ వనరులను కాపాడుకునే భాధ్యత ప్రతి ఒక్కరిది, రాబోయె తరాలకు మనము. పొదుపు చేసిన నీటిని సద్వినియోగం చేసుకొని రాబోయో తరాలకు ఇవ్వ వలసిన బాధ్యత అందరిదన్నారు, సామాజిక భాధ్యత ప్రతి ఒక్కరి భాధ్యత అని చెప్పడం జరిగినది. పిల్లలకు ఆస్తులతో పాటు, వారికి సామాజిక భాధ్యత కూడ ఇవ్వాలని చెప్పడం గుర్తు చేస్తు వారి భాధ్యతను. సక్రమంగా నిర్వహించడానికి, కృషి చేయాలని, ఇంకుడు గుంతలు, కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈకో -ఫ్రెండ్లీ హెల్పింగ్ హ్యాండ్ . మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ, మమత కోవెల తో పాటుగా కే. మమత, బి. జ్యోతి, కే రోహిణి, ప్రియాంక, ఎమ్. ప్రియదర్శిని, ఏ ,నిర్మల. భవాని, యాదమ్మ, కే .మహెష్, వెంకట వర్షన్, కే . పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రంగారెడ్డి ని కలిసిన యాదవ సంఘం నాయకులు



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 29:**
అబ్దుల్లా పూర్ మండలం అనాజ్ పూర్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం నాడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా అనాజ్ పూర్ గ్రామంలోని ఇందిరాసాగర్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లన్న గుడి ముందు ఇబ్బందిగా ఉన్న కరెంట్ స్తంభాలనుపక్కకుతొలగించాలని.అదేవిధంగా నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వాలని యాదవ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే రంగారెడ్డి దృష్టికి తేవడం జరిగింది. ఎమ్మెల్యే రంగారెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ శాఖ డీఈ నరేష్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని చెప్పారు అలాగే కమ్యూనిటీ హాల్ కి 5 లక్షల నిధులు వెంటనే మంజూరు చేయాలని డీఈ అబ్బాస్ ను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో పాటు అనాజ్ పూర్ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధియే ప్రధాన లక్ష్యం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు,హయత్ నగర్, మార్చి 29:**
హయత్ నగర్ డివిజన్ లోని బ్లడ్ బ్యాంక్ కాలనీ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ కాలనీ లో పూర్తి స్థాయి లో లేకపోవడం తో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ ఎక్సటెన్షన్ కొరకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత సిబ్బందితో కలిసి పైప్ లైన్ నిర్మాణం కోసం లెవెల్స్ పరిశీలించారు, అదేవిధంగా కాలనీలోని పలు వీధుల్లో మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని, కాలనీ సభ్యులు సమస్యను కార్పోరేటర్ కు వివరించడంతో వారు వెంటనే సంబంధిత జలమండలి సిబ్బందితో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు కొరకు ఎస్టిమేషన్స్ రూపొందించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గాలయ్య గౌడ్ , సుధాకర్ రెడ్డి , మల్లారెడ్డి , వెంకన్న , శ్రీనివాస్ నాయుడు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగా రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి: ఉక్కుల అశోక్

**వెలుతురు,రంగారెడ్డి జిల్లా, మార్చి 29:**
జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వేడుకొనుచున్నామనీ తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక అధ్యక్షుడు ఉక్కుల అశోక్ తెలిపారు,ఇతర జిల్లాల లో ఇద్దరు ,ముగ్గురు మంత్రులు ఉన్నారు కానీ రంగారెడ్డిజిల్లా కు ఒక మంత్రి కూడా లేరు అని రంగారెడ్డి జిల్లా నుండి గెలిచినా ఒకే ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి కి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రి పదవి ఇవ్వాలనీ అశోక్ డిమాండ్ చేశారు , ఈ ఉగాది పండుగ కు తీపి కబురు వస్తుందని ఆశిస్తున్నామనీ లేకుంటే ఈ నెల 31 న నిరాహార దీక్ష వాల్ పోస్టర్ రిలీజ్ చేస్తామని అశోక్ ప్రకటించారు ,ఏప్రిల్ 2 నా నిరాహార దీక్ష ను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామములోని గాంధీ విగ్రహం ముందు దీక్ష ఏప్రిల్ 2 నుండి ప్రారంభం కానుందన్నారు , మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ దీక్ష కు సిద్ధం అని ఉక్కల అశోక్ పేర్కొంటూ ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లాకు మంత్రి లెరని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలందరూ త్రీవ నిరుత్సాహములో ఉన్నారన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రావాలని ఎంతో కస్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ పదవులు నామినేట్ పదవులు రాక మరియు జిల్లాలోని ప్రజలందరూ జిల్లా అభివృద్ధి నోచుకోలేదని చాలా ఆందోళన చెందుతున్నారు రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలంటే మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ,జిల్లా కు మంత్రి పదవులు లేకుంటే రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎన్నికలో ఇబ్బందులు కలుగుతాయాన్ని ప్రతి నాయకుడు కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు



తెలంగాణ కు గుండె కాయ లాంటి రంగారెడ్డి జిల్లాకు ఇప్పటి వరకు మంత్రి లేకపోవడం కూడ నిరుత్సహానికి గురించేస్తుందిన్నారు. జిల్లాలో ఏ సమస్య ఉన్న మంత్రి కి చెప్పాలంటే జిల్లాకు మంత్రి పదవి లేదన్నారు రంగారెడ్డి జిల్లా నుండి ఏకైక కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచినా మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ సందర్బంగా తీపి కబురు చెప్పాలని కోరుతున్నాం జిల్లా మంత్రి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి ఒకరికి అండగా ఉండి వారిని సర్పంచులుగా, ఏంపిటిసి లుగా, జెడ్పిటిసులుగా గెలిపించు కోవడానికి వెన్ను దండిగా ఉండి కృషి చేస్తామన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి అన్నారు.

## వేమూరి అనంత రామకృష్ణశర్మకి గౌరవ డాక్టరేట్

- **సాహిత్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు డాక్టరేట్ ప్రదానం చేసిన ఏషియా ఇంట ర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యుని వర్సిటీ...**
- **అభినందనలు తెలిపిన పలు వురు ప్రముఖులు....**

**వెలుతురు,సిటీ కల్చరల్ మార్చి 29:**
అనంతశ్రీ కలం పేరుతో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన ప్రముఖ కవి వేమూరి అనంత రామకృష్ణశర్మకు తమిళనాడులోని ఏషియా ఇంటర్నే షనల్ కల్చరల్ రీసెర్చ్ యునివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసిం ది. సాహిత్యరంగంలో ఆయన చేసి న కృషికి గాను ఈ కేటగిరిలో ఎంపి క చేశారు. నగరానికి చెందిన వేమూ రి అనంత రామకృష్ణశర్మకు శనివా రం ఉదయం తమిళనాడులోని హొసూరులో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయనకు పలువురు ప్ర ముఖులు, యూనివర్సిటీ ప్రతిని ధుల చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ శర్మ మాట్లాడు తూ...చిన్నతనం నుంచే రచనలపై ఎంతో ఆసక్తి కన బరిచారని తెలి పారు. అదేవిధంగా గత 15 సంవ త్సరాలుగా సాహితీ రంగంతో పా టు అనేక సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నం



దుకు గాను గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలి పారు. ఇటీవల తాను రచించిన అనంత కవితాలహరి వచన కవి త్వం ఎంతో గుర్తింపు లభించింద న్నారు. ఇంగ్లీష్ కవితలో పోయేటిక్ కలెక్షన్స్ ఆఫ్ అనంతశ్రీ, హిందీలో అనంత శ్రీకి షాయరీ, తెలుగులో ఎందరో మహానుభావులు అందరికీ వంద నాలు పుస్తకాలు త్వరలో ఆ విష్కరించనున్నట్లు తెలిపారు. తె లుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో రచనలు చేసినందుకు



ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివ ర్సిటీ గుర్తించి సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ బహుకరించడం ఎం తో సంతోషంగా ఉందని తెలిపారు. అంతే కాకుండా తనపై మరింత బా ధ్యత పెరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సాంస్కృ తిక, సామా జిక సేవలో పాల్గొనాలని వారు పి లుపునిచ్చారు. ఈ సంద ర్భంగా రా మకృష్ణశర్మకు పలువురు ప్రముఖు లు అభిమానులు శుభాకాంక్షలు తె లియజేశారు.



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**వెలుతురు,హైదరాబాద్ మార్చి 29 :**



తెలుగు రాష్ట్ర ప్రజలకు సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు ఉగాది పండుగ శుభా కాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారంద రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు, విజయాలు సిద్ధిం చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవా లని, పంటలు బాగా పండాలని, రై తులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండా లని ఆయన కోరారు. కొత్త సంవత్స రంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండా లని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సం స్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లా లని సుబ్బారావు ఆకాంక్షించారు.ం

## బీఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బాలరాజుకు అండగా ఉంటాం

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 29:**

ఎల్బీనగర్ నియోజకవర్గం భారస పార్టీ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ గున్న బాలరాజు (బాలు) కొంతకాలంగా కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్‌తో అనారోగ్యానికి గురై, ఇప్పటికే రెండు సార్లు శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనారోగ్యం కారణంగా ఇంట్లోనే ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గమనించి, తనతో పాటు భారస పార్టీ కూడా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ మాజీ ధర్మకర్త ముద్ద కళ్యాణ్, డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు.

### - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

ఈ ఉగాది పండుగ మీ జీవితాన్ని ఆనందం, ఆరోగ్యం,శాంతితో నింపాలని కొత్త సంవత్సరం మీకు విజయాలు,సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ ఉగాది తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు ఈ కొత్త సంవత్సరం మీ జీవితంలో వెలుగులు నింపాలని, ప్రతి రోజు సంతోషంగా గడవాలని మనసారా కోరుకుంటున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.

## ఎస్ సి, ఎస్ టి సివిల్ రైట్స్ డే నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని చంద్ర నగర్ కమ్యూనిటీ హాల్లో ఎస్ సి, ఎస్ టి సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఎస్సై, డిప్యూటీ ఎమ్మార్వో రఘు యు డి సి అశోక్, పవన్, మల్లేష్, చంద్రశేఖర్, నవీన్, మహేష్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# టీకా బండి వాహనాలను ప్రారంభించిన డాక్టర్ వెంకటి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాద్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**

హైదరాబాద్ జిల్లాలో రొటీన్ ఇమ్యునైజేషన్ సెషన్‌లను నిర్వహించడానికి అధిక ప్రమాదం ఉన్న మరియు చేరుకోవడానికి కష్టతరమైన ప్రాంతంలో వాహనాలను ఉపయోగించేందుకు కమిషనర్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ANMలకు నాలుగు టీకా బండి వాహనాలను (హోండా యాక్టివా) కేటాయించారు. దీని ప్రకారం, హైదరాబాద్ DM&HO, UPHC ఖైరతాబాద్ (లావణ్య ANM), UPHC మెట్టుగూడ (శైలజ- ANM), UPHC శ్రీరామ్‌నగర్ (రజిత- ANM) మరియు UPHC సనత్ నగర్ (ప్రమీల- ANM)లకు వారి ప్రాంతాలలో అర్హత కలిగిన పిల్లలకు 100% టీకా కవరేజ్ కోసం కేటాయించారు. ఈ నాలుగు టీకా బండి వాహనాలను డాక్టర్ వెంకటి



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాద్ , జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూనిజేషన్ సెషన్ లను నిర్వహించడానికి, అర్హత కలిగిన పిల్లలకు 100% టీకాలు కవరేజ్ కోసం సిబ్బందికి వాహనాలు చాలా



ఉపయోగపడతాయని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. శ్రీధర్ జిల్లా ఇమ్యూనిజషన్ ఆఫీసర్, జక్కుల రాములు, జిల్లా మాస్ ఎడ్యుకేషన్ & మీడియా అధికారి, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్సింగి లో అరోన్ హాస్పిటల్ సీజ్ చేసిన వైద్యాధికారి

- **5 గురు నకిలీ ఆర్ ఎం పీ ల పై కేసులు నమోదు**
- **రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు**

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 29:**

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మరియు వైద్య బృందము గండిపేట్ మండలం నార్సింగిలోని ఆరోన్ హాస్పిటల్ ను నేడు సీజ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అరోన్ హాస్పిటల్



యాజమాన్యం వారు ఆసుపత్రి పర్మిషన్ రెన్యువల్ కొరకు సమర్పించిన డాక్యుమెంట్లలో సమర్పించిన రెంటల్ డీడ్ ఫోర్జరీ డాక్యుమెంట్ గా విచారణలో తేలినది మరియు బిల్డింగ్ యజమాని ఆసుపత్రి వారు సమర్పించిన రెంటల్ డీడ్ నకిలీదని ఫిర్యాదు చేయడం జరిగినది. అయితే ఆసుపత్రికి ఉన్న అనుమతులను తేదీ 19.3. 2025 రద్దు చేయడం జరిగినది. రద్దు చేసిన అనంతరం అనుమతులు తిరిగి పొందెంతవరకు ఆసుపత్రిని మూసి ఉంచాల్సిందిగా నోటీసులు ఇవ్వడం జరిగినది. ఆసుపత్రి యజమాన్యం వారు ఆసుపత్రిని మూసివేయకుండా కొనసాగిస్తున్నందున శని వారం ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగినది.

అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తనిఖీలలో ఐదుగురు ఆర్ఎంపీలను నకిలీ వైద్యులుగా గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగినది. ఈ ఆర్ఎంపీలపై పోలీస్ కేసులు నమోదైనప్పటికిని క్లినిక్ లు కొనసాగిస్తున్నందున

1) వెంకటేశ్వర క్లినిక్<br>మార్తాండ నగర్<br>న్యూ హాఫీస్ పెట్, కొండాపూర్
2) శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ప్రేమ్ నగర్, బి బ్లాక్<br>న్యూ హాఫీస్ పెట్, కొండాపూర్



3) కవిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్<br>మార్తాండ నగర్, న్యూ ఆఫీస్ పెట్, కొండాపూర్
4) రెహమానీయా క్లినిక్<br>గణేష్ మండపం దగ్గర<br>న్యూ హాఫీస్ పెట్
5) కిరణ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్<br>SBI బ్యాంక్ ఎదురుగా<br>మదీనాగూడ

పై ఐదు క్లినిక్ లు కూడా ఎలాంటి అనుమతులు, అర్హతలు లేకుండా క్లినికల్ కొనసాగిస్తున్నందున క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టము- 2010 సీజ్ చేయనైనదనీ జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు తెలిపారు,




## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు..



**కూకట్ పల్లి మార్చి 29 వెలుతురు:**
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో శనివారం వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

- కాంగ్రెస్ నాయకుడు యుగంధర్ రెడ్డి..

**కూకట్ పల్లి మార్చి 29 వెలుతురు:**



కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఉగాది పండగ, తెలుగు ప్రజల నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని, దినదినం అభివృద్ధి చెందుతూ మంచి మార్గములో నడుచుకుంటూ పది మందికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపును ఇచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకు పోయేందుకు కార్యక్రమాలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి మార్చి 29 వెలుతురు:**
ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని,



ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. షడ్రుచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిష్యత్తులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ దొడ్ల...



**కూకట్ పల్లి మార్చి 29 వెలుతురు:**
పవిత్ర రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తన కార్యాలయం వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి శనివారం డివిజన్ లోని ముస్లిం సోదరులకు, ఆడపడుచులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. డివిజన్ లో ఉన్న ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మజర్ ఫారూఖ్, ఖలీమ్, బషీర్, నికత్ ఫాతిమా, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**కూకట్ పల్లి మార్చి 29 వెలుతురు:**



తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కే పి హెచ్ బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు, అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి జేఎన్టీయూ సర్కిల్ లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నాయకులు, అభిమానుల సమక్షంలో జే ఎన్ టి యు సర్కిల్, టెంపుల్ బస్టాప్ మీదుగా వసంత నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి పలు తెదేపా దిమ్మెల వద్ద జెండా ఆవిష్కరించి రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమ, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, తెలుగు యువత నాయకులు కాకర్ల గోపికృష్ణ, అట్లూరి ప్రవీణ్, సాంబశివరావు, కిరణ్, ఆదిలక్ష్మి, రేఖ, రామకృష్ణ, కిషోర్ కేతినేని, మదన్మోహన్, కిలారు బాబు, సిరివరపు మధు, అజయ్, పవన్ మూర్ని, రాజేష్ పొట్లూరి, శివ చదలవాడ, మణికంఠ వర్మ, జీవన్, శివ చౌదరి, అశోక్, విక్రమ్, పవన్, యశ్వంత్, మణి, సాయి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ స్మశాన వాటికలో మిగులు అభివృద్ధిపనులకునిధులుమంజూరు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 29:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం మన్సూరాబాద్ డివిజన్, ఆటోనగర్ స్మశాన వాటికలో మిగులు అభివృద్ధి పనులకు 54,40,000/- లక్షల నిధులు మంజూరయ్యాయి,ఈ నిధులతో మీగులు పనులు త్వరలోనే ప్రారంభవుతాయని పరిసర కాలనీల సంక్షేమ నాయకులతో పాటు మన్సూరాబాద్ కాటికాపరులతో కలిసి జీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్మశాన వాటికలో కావాల్సిన వసతుల రిత్యా ఈ ప్రదేశాన్ని శని వారం పర్యవేక్షించడం జరిగింది,ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ రెడ్డి మాట్లాడుతూ ఆటోనగర్ స్మశానవాటికలో గతంలో చేసిన అభివృద్ధిలో భాగంగా ప్రహరీ గోడను తొలగించి పవర్ బోర్ మోటార్లను, ఇనుప సామాగ్రిని తదితర సామాగ్రిని దొంగలించడం జరిగిందని ఆరోపించారు,జడ్జస్ కాలనీ ఫేస్-1, జడ్జస్ కాలనీ, శుభోదయ కాలనీ, విజయశ్రీ కాలనీ, చిత్రసీమ కాలనీ, హిమపురి కాలనీ, సహారా స్టేట్స్, చండీశ్వరి కాలనీ తదితర కాలనీల సంక్షేమ నాయకులు కలిసి



ఆటోనగర్ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ వేసి ఈ స్మశాన వాటికకు కాపలాదారుని నియమించాలని వారికి సూచించారు.మన్సూరాబాద్ కాటికాపరులు దహన సంస్కారాలకు అడ్డగోలుగా నగదు తీసుకోవద్దని, స్మశాన వాటికలో కష్టం మాత్రమే చేయాలని బొందలు అస్సలు పెట్టకూడదని లేదంటే చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్లో ఎక్కడైతే వాటర్ స్టాగ్నెట్ పాయింట్లు ఉన్నాయో వాటిని నిర్మూలించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం జరిగిందని అట్టి పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని నరసింహా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు అంజయ్య గౌడ్, చంద్రారెడ్డి, సయ్యద్ జానీ, దామోదర్ గౌడ్, రాఘవేందర్, రవిచంద్ర, దశరథ్, ప్రసాద్, అనిల్ కాటికాపరులు ఈశ్వర్, శ్రీకాంత్, చంద్రమోహన్ %ఽ% బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, తెలంగాణ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ ద్వారా బడుగు బలహీన వర్గాల నుండి ఎంతోమంది నాయకులను తయారు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.విజనరీ లీడర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మేము పార్టీలో పని చేస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు. ఉపాధి అవకాశాలు సృష్టించడంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచంలో వస్తున్నటువంటి టెక్నాలజీని పరిచయం చేసి ఆ దిశలో యువతను ముందుకు నడిపించి ఉద్యోగ అవకాశాలు సృష్టించి తద్వారా సంపద సృష్టించడంలో, వచ్చిన సంపదతో అభివృద్ధి పనులు చేయడంలో తెలుగుదేశం పార్టీ తర్వాతనే అన్ని పార్టీలు అని అన్నారు. ముందు రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట మండలం ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, బొబ్బిలి నర్సింహ, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నర్సింహా, పోచబోయిన మల్లేష్, గాదె జాని, కుర్మా మహేందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో సిపిఎం పార్టీకి నాయకులకు ప్రజలు ఓట్లేస్తారు.

- సమస్యలను పరిష్కరించడంలో సిపిఎం పార్టీ ముందుంటుంది.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**
సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కై. జన చైతన్య పాదయాత్ర మండల వ్యాప్తంగా 24 గ్రామాలు 132 .కిలోమీటర్లు 6. రోజులు జరిగిన, పాదయాత్ర బృందం సభ్యుడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు మాట్లాడుతూ, మౌలికమైన సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ పాదయాత్ర సుమారు పదివేల మందిని కలవడం జరిగింది. పార్టీ కార్యకర్తలకు నూతన వరవడి ఏర్పడింది. పాదయాత్ర ద్వారా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించడం ఏన్నారు. దగ్గర రంగమ్మ గూడెం. వీధుల వాగు బాట మరమ్మతులు చేస్తామని అధికారులు సైదు మీద పోవడం జరిగింది. అధికార పార్టీ నాయకులకు వణుకు పుట్టి మేము చేస్తున్న ధర్నాను పోలీసు వలల్లతో ధర్నాను అడ్డుకోవడం అధికార పార్టీలో వణుకుపుట్టించడం జరిగింది.సిపిఎం పార్టీ కి ప్రజలలో మంచి ఆదరణ లభించింది. వచ్చే ఎన్నికల్లో సిపిఎం పార్టీ నాయకులు.కు.విజయాన్ని కట్టబెడతారని, ఆశాభావం వ్యక్తం చేశారు. కందుల హనుమంతు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు.

# కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల్ 31 వ వార్షిక ఉత్సాహాలు

శ్రీ విశ్వావసు నామ ఉగాది స్వాగతం కవి సమ్మేళనము

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 29 :**
మున్సిపల్ పట్టణంలో శనివారం రోజున అక్షర సేవ అక్షర సాహితి మరియు ఆధ్యాత్మిక సేవ, సిద్ధాంత కౌముది యజ్ఞగన కళా రత్న పురోహితరత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించ నైనది కార్యక్రమమును పద్మశ్రీ పురస్కృతులు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య జ్యోతి ప్రకాశం చేసి సభను ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ళ మాట్లాడుతూ తెలుగు భాషకు తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం చేయాలన్నారు. తెలుగు భాష పైన అభిమానము పెంచుకోవాలి. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆలేటి గోవర్ధన్ మాట్లాడుతూ తెలుగు భాషలోని మాధుర్యం మాట్లాడుతున్నప్పుడు వెలువడుతున్న ధ్వని తరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి ప్రపంచంలో ఈ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉన్నదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కొంతవరకు తెలుగు ఎడల అభిమానం ఉన్నప్పటికీ ఉన్నత ఉద్యోగాలు సాధించుటకు ఆంగ్ల మాధ్యమం అవసరమని అపోహలో పిల్లలు తల్లిదండ్రులు గుర్తించాలన్నారు సాహిత్య సంస్కృతిక సంస్థలు ప్రజలలో



అవగాహన కలిగించడానికి కృషి చేయాలన్నారు, అక్షర సేవా పురస్కారం గ్రహీత గుమ్మి రాంరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ఇంకను జానపద కళలు జీవముతో ఉండడానికి సామాజిక సంస్థలు కృషి ఉన్నదని అన్నారు. భాషా సాహిత్య కళలు రచనలు వెలుగులోకి రావాలన్నారు అక్షర సాహిత్య పురస్కారం డాక్టర్ దాసోజు పద్మావతి శ్రీ క్రోధి నామ అక్షర సేవా పురస్కారం శ్రీ వనం చంద్రమౌళి మరియు శ్రీ నామ అక్షర సాహితీ పురస్కారము దండమూడి శ్రీ చరణ్ కు ఆధ్యాత్మిక సేవ పురస్కారం సంస్థాన్ నారాయణ పురమునకు చెందిన సాధు వెంకన్నకు, యక్షగాన కళా రత్న పురస్కారం యాట వెంకటేశ్ కు పురోహిత సిద్ధాంత కౌముది పురస్కారం బ్రహ్మశ్రీ రాళ్ల శివ రామాచార్యులకు అందజేయమైనది పురోహిత రత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కారమును సంగారెడ్డికి చెందిన మహమ్మద్ షరీఫ్ కు హైదరాబాద్కు చెందిన రమాదేవి కులకర్ణికి కార్యక్రమమునకు సంస్థ అధ్యక్షులు పోలే సత్తయ్య అధ్యక్షత వహించారు బడుగు శ్రీరాములు స్వాగతం చేశారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య పున్న సత్యనారాయణ షేక్ కాజా యూసుఫ్, గుండు వెంకటేశం గోషిక బాల నరసింహా సునీత విద్యారాణి జయప్రకాష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకోని స్వయం ఉపాధి పొందాలి

- రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం.
- నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**
ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.



## చందన స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 29 :**
మున్సిపల్ పరిధిలోని చందన స్కూల్లో దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ గురువారావు హాజరై మాట్లాడుతూ స్వపరిపాలన ముఖ్య ఉద్దేశం పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, టీచర్ల గొప్పతనం తెలుస్తుందని, టీచర్ యొక్క విలువ తెలుసుకొని, శ్రద్ధగా చదివి మంచి స్థానం పొందాలని, ప్రాథమిక దశలో మంచి అలవాట్లు పెంపొందించుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు రామేశ్వరి, డైరెక్టర్ గోవర్ధన్, ఉపాధ్యాయులు, స్వప్న, పద్మ, గీత, స్వాతి, రేణుక, అర్చన, జగదీశ్వరం, కవిత, రమ, దీప, లావణ్య, పూజిత తదితరులు పాల్గొన్నారు .

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 29 :**
మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రోజు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను కుందారపు కృష్ణమాచారి అధ్యక్షులు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఆవిష్కరించినారు అనంతరము కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాలవేసి నివాళులర్పించనైనది, తెలుగుదేశం పార్టీ 43వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కేకులు కట్ చేసి స్వీట్లను పంచడమైనది సభా అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య గారు మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో కృష్ణమాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చేతుల మీదుగా నిర్మాణము జరిగినది తెలుగుదేశం పార్టీ 9 నెలలోనే ప్రభుత్వంలోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడినారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించుకోవాలని కోరినారు. అనంతరము ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్యగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో సభ్యత్వ పెద్ద ఎత్తున చేపించిన కార్యకర్తలను నాయకులను అభినందించనైనది మునుగోడు నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ లో సభ్యత్వ నమోదు రెండవ స్థానంలో నిలిచినది అలాగే తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల్లో పొందవ 19వ స్థానంలో దక్కించుకున్నది కావున ప్రతి ఒక్క కార్యకర్తలకు మనస్ఫూర్తిగా మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్, వర్కాల వెంకటేష్ గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్ గౌడ్, ఎట్ల రామిరెడ్డి, తడక కోటేశ్వర్, గుర్రం నరసింహ, నూనె వెంకటేశం, ఉపేంద్ర చారి, ముత్యాల పాపిరెడ్డి, యాట వెంకటేశం, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, బోసి నరసింహ, దాచేపల్లి శ్రీమన్నారాయణ, గుర్రం యాదగిరి, ఆకుల శంకరయ్య, ఎర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ గారు డిమాండ్



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 29 :**
ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి రైతులను ప్రజలను ఆదుకోవాలని తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి నిధులు కేటాయించాలి చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు శనివారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమాల్లో భాగంగా ఆర్డీవో ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహించి ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు 2500/- రూపాయలు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ని లవని పట్టాలు పట్టా భూములు ధరణి నిషేధం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారు రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలి, మందోలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెం(458)(327)(289) మందోల గూడెం సింగరాయ చెరువు ఈ నిరుపేద రైతులకు భూ సమస్య పరిష్కరించి పాస్బుక్కులు ఇవ్వాలని కోరుతున్నాము చౌటుప్పల్ లో ఉన్న వంద పడకల హాస్పిటల్ ని పూర్తి చేయాలి, మండలానికి సాగు త్రాగు నీరు పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాలను అందించాలి ఫిలాయి పెల్లి కాల్వ నుండి పిల్ల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలి ఎండిన పంటలకు నష్టపరిహారము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం మద్దతు ధర కల్పించాలి కింటాలుకు వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి, రైతందానికి రెండు లక్షల పైనున్న రుణమాఫీ చేయాలి జాతీయ గ్రామీణఉపాధి పథకంలో పని కో రిన అందరికీ పని కల్పించాలి రోజుకు ఎనిమిది వందలు దినసరి కూలీ ఇవ్వాలి, అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలి అరులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు రాజీవ్ వికాస్ పథకం మంజూరు చేయాలి గ్రామాలలో మంచినీరు కరెంట్ సమస్యలు అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం మౌలిక వసతులు కల్పించాలి ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్య నిత్యవసర వస్తువులను అందించాలి మధిర తండాలలో నూతన రేషన్ షాపులను ప్రారంభించాలి స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను వాయు కాలుష్యాన్ని అరికట్టాలి స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి గతంలో లేవట్ 10% భూములు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి గ్రామకంఠం ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా కాపాడాలి పై సమస్యలన్నీయు సిపిఎం పోరు యాత్ర ద్వార గుర్తించిన స్థానిక సమస్యలు మహాధర్నా ద్వారా సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష, రాగిరికిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్ చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, పొట్ట శ్రీను, పల్లె మధు కృష్ణ, బోధస్ వెంకటేష్, ఆదిమూలం నందీశ్వర్, మీసాల శీను, కొంతం సుశీల, రోడ్డ సోని చెరుకు లక్ష్మమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు, శాఖ కార్యదర్శి లు రత్నం శ్రీకాంత్, గండని మహేష్, జక్కిడి రమణారెడ్డి, కంచర్ల రాజు, నేరేడు మహేష్, రాజు షావుకారి, కంచర్ల రాజు, బాలగోని బాలరాజు, గంగిడి శ్రీనివాస్ రెడ్డి, ఇటబోయిన శేఖర్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పల్లె శివకుమార్, జంగిలి కృష్ణ, ఎలుకరాజు యాదగిరి, యాట బాలరాజ్, యాట అశోక్, లక్ష్మారెడ్డి చప్పిడి భూపాల్ రెడ్డి, జంగిలి మహేష్ జంగిలిసాయి, నీల రవికుమార్ మంద బుచ్చిరెడ్డి, మానే కుమార్, కొండే అంజయ్య, డివైఎఫ్ఐ సుజిత్, ఎస్ఎఫ్ఐ శ్రీను, రాపోల్ పద్మ, ఎలక రాజు సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహక బహుమతి పురస్కారం అందుకున్న కత్తుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 29:**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగ వారి గూడెం గ్రామానికి చెందిన బాలు కత్తుల కు ప్రోత్సాహక బహుమతి పురస్కారం అందజేయడం అందుకున్నారు. అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల్ వారు 31 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు పురస్కరించుకొని ఉగాది కవి సమ్మేళనంలో భాగంగా నేల తల్లిని కాపాడుదాం అనే అంశం పైన రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన అలిసేరి గోవర్ధన్ వైస్ ఛాన్సలర్ రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం త్రిబుల్ ఐటీ బాసర గారి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి పురస్కారాన్ని లింగ వారి గూడెం గ్రామానికి చెందిన బాలు కత్తులను మెమెంటో సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సత్కరించారు.

# విద్యుత్ ఘాతంతో భీమనపల్లి సైదులు రైతు మృతి



**గట్టుపల్ వెలుతురు మార్చి 29:**
నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులు వయసు 47 వ్యవసాయం మరియు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు ఇతనికి రెండు ఎకరాల వ్యవసాయ భూమి కలదు వరిపంట వేశారు కరెంటు పోయి వచ్చిన తర్వాత బోర్ మోటర్ పెట్టడానికి పొలం వద్దకు వెళ్లి బోరు మోటర్ స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు అందుబాటులో ఎవరూ లేకపోవడం అక్కడికక్కడే మరణించారు. సైదులుకు ఇద్దరు భార్య కుమార్తెలు ఒక కుమారుడు తల్లి కలరు ఈ కుటుంబం మొత్తము సైదులు మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వీరు నిరుపేద దళిత కుటుంబానికి చెందినవారు ఈయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు కల్ముకున్నాయి కుటుంబం శోకసంద్రంలో పడినారు వీరి కుటుంబం వీధిన పడినది. సైదులు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధానా ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అన్నీ శుభాలు కలగాలి

## తెలుగు ప్రజలకు ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు



రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29 తెలుగు ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ప్రియదర్శిని మేడి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆమె అన్నారు.




# కాంగ్రెస్ గ్యారంటీలు అందక ప్రజల బీజేపీ నిర్వహించే సభల్లో దరఖాస్తులు

- దరఖాస్తుల రూపంలో వెలువడుతున్న ప్రజాగ్రహాన్ని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 29:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ నిర్వహించారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ?2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ ?4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడు.ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని కంకణాలగూడెం (శేరిగూడెం) గ్రామంలో ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉన్నది. ఈ రోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్, జిల్లా కలెక్టర్ భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేస్తాం. ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. బీజేపీ చేస్తున్న ఈ కార్యక్రమంతో ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చి, కాంగ్రెస్ పార్టీ మీద ప్రజాగ్రహం పెరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు మేలు చేకూర్చే ఈ కార్యక్రమం తీసుకున్న బిజెపి కార్యక్రమాలను నిలిపివేయాలని కుట్రకు పాల్పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కానీ ఇతర అనేక పథకాలు రైతుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,శేరిగూడెం బూత్ అధ్యక్షులు ఏనాల తిరుమలల్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి,ఓర్సు విజయ్,ఎలిజాల శీను,భూసా శీను,గుండె మల్లేష్ యాదవ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,శివ,సింగం నాగరాజు,వర్ధం రాజు యాదవ్,గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో కాసిగూడెం లో ఇఫ్తార్ విందు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 29 :**

సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కేంద్రంలో జనగాం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాషిగూడెం లోని మజీద్ ఏ తఖ్వా మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు.అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.సర్వమత సారం ఒక్కటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ప్రభుత్వ పరంగా మొదటిసారిగా దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,మండల నాయకులు బైకని సైదులు యాదవ్, తుర్క కాష కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,గడ్డం అంజయ్య, మాజీ వార్డు సభ్యులు తండా యాదయ్య,బెల్లంకొండ నర్సింహ, మంచాల ఐలయ్య,ఏర్పుల సాయి,బొంగు బుచ్చయ్య,లోడే పక్కిరా,ముస్లీం మైనారిటీ నాయకులు చాంద్ సాబ్, నజీర్,కరీం సాబ్,అజీమ్,షరీఫ్,రహీమ్, సలీం మున్నా హైమత్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**

మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో, మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని, ధ్వజమెత్తడం జరిగింది జనవరి 26వ తేదీ రోజే పథకాలు అమలు చేస్తామని రైతు భరోసా నిధులు ఆరోజు రాత్రి విడుదల చేస్తామని, చెప్పి నేటికీ మూడు నెలలైనా ఇంతవరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు రాలేదు. అలాగే ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎవరికీ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియనే మొదలు కాలేదు. రైతు ఆత్మీయ భరోసా భూమిలేని రైతు కూలీలందరికీ ఇస్తానని చెప్పి, ఇప్పటివరకు ఏ ఒక్కరికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో మరలా ప్రజలను మోసం చేయడానికి రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపి మరలా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, నాయకులు మిరియాల మల్లేశం, రామిని లక్ష్మణ్, ఎండి అజాజ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఆవుల సత్తయ్య, మోటే నరేష్, ఎండి మోసబ్, బాసాని రాజు, లవణం ఉపేందర్, ఎండి అంజద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**

మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజమల్లయ్య మరణించగా అతని యొక్క ఇంటి వద్ద దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. అలాగే బాచుపల్లి గ్రామంలో బొక్క పూలమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి, నాయకులు మారోజు అనంత చారి, పులిపలుపుల వీరస్వామి, మిర్యాల మల్లేశం, మామిళ్ల అశోక్, గర్దాస్ విక్రమ్, బత్తిని మహేష్ మోటి నరేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఆవుల సత్తయ్య, కదారి శివ, నాగరాజు అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# యుగాది ఉగాది సత్య ఆత్మీయ పురస్కారం 2025



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**

ఆత్మీయ అభినందన పత్రం సంచలన నిజాల వేదిక సత్య న్యూస్ ఛానల్ నల్లగొండలో నిర్వహించిన ఉగాది సత్య ఆత్మీయ పురస్కారం కార్యక్రమంలో భాగంగా గడ్డం శీను కి వాగ్గేయకారుడు రంగంలో చేసిన అవిరల కృషి కి గాను ఉత్తమ ఆత్మీయ పురస్కారం అందజేస్తూ ఆత్మీయ అభినందన పత్రం. హృదయపూర్వకంగా బహుకరించడం అయినది.

**సదా మీ ఉన్నతని కోరే ,సత్య న్యూస్ ఛానల్**

# హిందూ ముస్లింల ఐక్యత విలసిల్లేలా మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**కాంగ్రెస్ పార్టీ యువ నేత కంచర్ల బలరామ్ కురుమ**



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్, ( మార్చి 29 )**

హిందూ ముస్లింల ఐక్యత విలసిల్లే విధంగా మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ యువ నేత కంచర్ల బలరాం కురుమ అన్నారు. శనివారం ఆయన యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులతో కలిసి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతి రోజు ఉపవాస దీక్షలు చేస్తూ సాయంత్రం దీక్ష విరమణ చేసే ఈ పవిత్ర రంజాన్ మాసం ఎంతో గొప్పదని అన్నారు. హిందూ ముస్లింల ఐక్యత కు ఈ పండుగ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. రంజాన్ సందర్భంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి పండుగను జరుపుకుంటారని అన్నారు. హిందువులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తూ వారితో కుటుంబ సభ్యుల వలే కలిసి ఉంటారని అన్నారు. ఇలాంటి పండుగలు గ్రామాలలో సుఖసంతోషాలతో పాటు మతాల కతీతంగా ప్రతి ఒక్కరిని ఏకం చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి పండుగలను పెద్ద ఎత్తున చేసుకోవాలని అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసిమెలిసి ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ యువ నేత కంచర్ల బలరాం కురుమను శాలువాల తో పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..



**వెలుతురు న్యూస్ నూతనకల్.. మార్చి 29**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ప్రారంభం రోజు (యుగాది) ఉగాది పండుగను జరుపుకుంటామని,కొత్త సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లెలా ఆ భగవంతుడు అందరికీ వరాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## ముస్లిం సోదరులకు అండగా ఉంటాం

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- మాసాయిపేటలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్ , ( మార్చి 29 )**
ముస్లిం సోదరులకు అన్నివేళలా అండగా నిలిచి వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడతామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో శనివారం ముస్లిం సోదరులకు మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక రంజాన్ మాసం అని అన్నారు ఈ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు అన్ని రకాలుగా దేవుడు ఆశీస్సులు లభించాలని వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుతున్నామని అన్నారు హిందూ ముస్లింలు ఇలాగే ఐక్యతగా ఉంటూ అన్ని పండుగలను ఐక్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మాసాయిపేట మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ ను ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్ , పాండవుల సత్య ప్రకాష్ , ఏలేందర్ రెడ్డి, నసీరుద్దీన్ యాకూబ్ , ఎండి జహంగీర్, ఇమామ్ పాషా, ఉస్మాన్, కనకమ్మ, ఎండి బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు

**శని అమావాస్య పురస్కరించుకొని శనీశ్వరునికి తైలాభిషేకం చేసిన మంత్రి...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 29:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్త క్షేత్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చెందిన వేద పండితులు మంత్రి దామోదర్ రాజనర్సింహ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శని అమావాస్య సందర్భంగా ఆయన శనైశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో శని యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హాజరైన ఈ ప్రత్యేక కార్యక్రమానికి భక్తుల అధిక సంఖ్యలో హాజరయ్యారు. శనైశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మంత్రి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. శని అమావాస్య పురస్కరించుకొని మీద పండితులు ఇక్కడకు వచ్చిన భక్తులకు మహిమపై ప్రవచనాలు అందించారు. భక్తులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హోమాలలో పాల్గొనడం విశేషంగా కనిపించింది. ఈ సందర్భంగా మంత్రి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు ఆశ్రమం అభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఎంతో పవిత్రమైన స్థలమని ఇక్కడ భక్తులు శనీశ్వరుని కృపను పొందడానికి ఎంతో విశ్వాసంతో వస్తుంటారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పిఠాధిపతి అవార్ధిత గిరి మహారాజ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేకమంది భక్తులు గ్రామస్తులు ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

## 31వ డివిజన్లో ఇంటింటికి కాషాయ ధ్వజం పంపిణీ.



**కరీంనగర్ వెలుతురు మార్చి 29:**
కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, శంకర్,రామారావు,పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 29**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామన్నపేట, చిట్యాల, నార్కెట్‌పల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.

## నేను ఉగాదిని...!!

నేను ఉగాదిని
ఈ సారి నా పేరు విశ్వావసుని
నేను మీ భవిష్యత్తు ప్రబోధిని
పచ్చని ఆకులలో
నల్లని కోకిల గానాన్ని
షడ్రుచులతో మీ బతుకు
జీవన నాదాన్ని
నిన్నటి దాకా నేను
ఆకులు రాలిన మోడుని
నేడు పచ్చని ఆకులతో
కొత్త అంగులు తొడిగిన
అందమైన ప్రకృతిని
పంచభూతాలు కాలంతో
చేసే కరచలనాన్ని
ఉగాది కోసం ఒత్తులు
వెలిగిన అగరు బత్తులు
మురిపంలో భక్తులు
నాకు విరగకాసిన కవిత గుత్తులు
నేల గర్భం దాల్చింది
ప్రకృతి ప్రసవించింది
ప్రకృతి నిరంతరం
నిండు గర్భిణి
ప్రకృతి నిరంతరం
ప్రసూతి కేంద్రమే
ఆకుపచ్చని
బిడ్డలను కంటది
పక్షులు పరవశించి
పచ్చని గానాన్ని చేస్తాయి
నేను కొత్త సృష్టికి
ప్రాణం పోస్తాను
ప్రకృతిని తొవ్వి చూస్తే
ప్రతి కణం సృజనమే
పుట్టుక మరణం కాల
గర్భంలో కలిసిపోతాయి
కోట్లాది తారల నిరీక్షణ
అనంతరం సూర్య ప్రదర్శన
సూర్యుడు ప్రియురాలిని
వెతుకుతూ పడమర
మాయమైపోతాడు
మళ్లీ కొత్త వెలుగులతో
365 రోజులకు
పరాభవనై మళ్లీ వస్తాను
మీ బతుకులలో
సుఖ సంతోషాలను తీసుకొస్తాను




-మీ
**రాంచందర్ భీంవంశీ,**
సహజ,కవి,గాయకులు,
జహీరాబాద్ , 9951619119



## పర్మిషన్లు లేని గ్రానైట్ త్రవ్వకాలను సీజ్ చెయ్యాలి..

### గనులు మరియు భూగర్భ శాఖ అధికారి కిఫిర్యాదుచేసినసామాజిక కార్యకర్త గట్టు సాయిరాం



**కరీంనగర్ వెలుతురు మార్చి 29:**
గ్రానైట్ తవ్వకాల కోసం అనుమతులు తీసుకున్న దానికంటే అనుమతి లేకుండా ఇనామ్ భూములు, అసైడ్ భూములు, లావని పట్ట, దేవాదాయ భూములని తేడ లేకుండా ఎక్కడిక్కడ యదేచ్ఛగా గ్రానైట్ కోసం తవ్వకాలు జరుపుతున్నారని ఈ విషయంలో తగిన విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం శనివారం రోజున కరీంనగర్ మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, చెంజర్ల,మొలంగూర్, కొతగట్టు, చింతలపల్లి, భేతిగల్, రంగాపూర్, లాంటి ప్రాంతాలలో అనేక ఎత్తైనకొండలలో కొంత వరకు పరిమిషన్ తీసుకోని ఇష్టం వచ్చినట్టు , యదేచ్ఛగా తవ్వకాలు జరిపి గ్రానైట్ ను ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తవ్వకాల వల్ల అనేక వాన్య జీవులు తమ స్థావరాలను వదిలి గ్రామాలలోకి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. . సహజ వనరులను ఇష్టం వచ్చినట్టు వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్న దానిపై సమగ్ర విచారణ చేపట్టి , 2018 సంవత్సరం నుండి 2025 వరకు ఎంత గ్రానైట్ ఎగుమతి చేసారో తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. గ్రానైట్ కోసం కొండలను తవ్వడానికి గోరంత అనుమతులు తీసుకోని, ఆ కొండలే మొత్తం లేకుండా చేస్తున్నారని, అక్రమంగా తరలించే గ్రానైట్ కి ప్రభుత్వనికి ఎంత సినరేజ్ చెల్లిస్తున్నారో బహిరంగంగా రికార్డులతో చెప్పాలని, కొన్ని గ్రానైట్ క్వారీలు సిసరెజ్ ఎగొట్టి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండికొడుతున్నారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. గ్రానైట్ క్వారిలపై విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి పర్మిషన్లు ఎంత వరకు ఉన్నాయో అంత ఎరకే తవ్వకాలు జరిపారా అనే విషయంపై తగిన విచారణ జరపాలని, సినరేజి చెల్లించని క్వారీలను , దీనికి సహకరించిన గ్రామ స్థాయి అధికారుల నుండి రాష్ట్ర స్థాయి అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోని, క్వారిలను సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. . లేని ఎడల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
జిల్లా కేంద్రంలోని కాలేజ్రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటులో భాగంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతది అయిందని, ఈ క్రమంలో నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉప గణాంక అధికారిగా పని చేస్తూ ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో అడ్లూరి రామకృష్ణమూర్తి దంపతులను ముఖ్య ప్రణాళిక అధికారి జి. సత్యంతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అడ్లూరి రామకృష్ణమూర్తి విధులలో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ముఖ్య ప్రణాళిక అధికారులు కృష్ణయ్య, రవీందర్, ప్రణాళిక శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తీవ్ర ఎండతో పడిపోయిన ఉపాధి హామీ కూలీ కి మెరుగైన వైద్యం అందించాలి

### బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ వెలుతురు మార్చి 29:**
తీవ్ర ఎండతో ఉపాధి హామీ పనులకు వెళ్లి పడిపోయిన సిరిసిల్ల గణపతి కి మెరుగైన వైద్యం అందించి వారికీ ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజున తీవ్ర ఎండతో పడిపోయిన గణపతి ని 108 లో కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రిలో చేర్చగా వారిని పరమార్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో రోజులాగే ఉపాధి హామీ పనికి వెళ్లిన కార్మికులు పని ప్రదేశం గట్టిగా ఉండడం వల్ల ముందు రోజే ఆ ప్రదేశంలో నీటితో తడిపి శుక్రవారం రోజున పనికి వెళ్లగా ఎండ తీవ్రంగా ఉండడం వల్ల నీటితో పని ప్రదేశాన్ని తడిపిన చెట్ల పొదలు ఎంత తీసిన రాకపోయే సరికి ఇంటికి వెళ్లి గడ్డపార తీసుకు రావడానికి వెళ్ళుతుండగా ఎండ ఎక్కువ ఉండడంతో అక్కడే కల్లు తిరిగి పడిపోవడంతో 108 కు ఫోన్ చేయగా అంబులెన్సు వచ్చి కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రిలో చేరచారని, ఇప్పటికి సంబంధిత అధికారులు అస్పత్రికి రాలేదని, పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలికి ప్రమాదం జరిగిన ఇప్పటివరకు అధికారులు బాధితున్ని పరమార్శించక పోవడం బాధ్యత రహిత్యమని, ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం అని వేంటనే ఉపాధి హామీ అధికారులు స్పందించి వారికీ మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణి చేయాలని, ఎండ ప్రమాదాల నుండి కూలీలకు రక్షణ కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రాహ్మణపల్లి యుగేందర్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సింగరేణి భూసంబంధిత సమస్యలపై సమగ్ర విచారణ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక నెల లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీనివాస్, దేవేందర్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల, సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని సింగరేణి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి ఓపెన్కాస్టు ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం గుత్తేదారుపల్లె గ్రామంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం అర్హులైన వారికి నష్టపరిహారం త్వరగా అందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన అనర్హులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. నష్టపరిహారం కొరకు తప్పుడు వివరాలతో వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి భూములు ఆక్రమణ గురైనట్లయితే సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయి నివేదిక రూపొందించి, తద్వారా ఆక్రమణలు తొలగించే విధంగా సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తి పన్ను లను ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా చెల్లించాలని, సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**





జిల్లాలో పండుగలను మతాలకు అతీతంగా అందరు కలిసిమెలసి సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వంచే జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి రౌఢాఖాన్, మండల తహశిల్దార్ రఫతుల్లా, ముస్లిం మత పెద్దలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పండుగలను మత సామరస్యంతో ప్రజలందరు కలిసిమెలసి సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి పండుగను వేడుకలా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం

- **ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.**
- **మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్టారీత్యా నేరమని, చట్టాలను ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్, శశిధర్ రెడ్డి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో, మందమర్రి, రామకృష్ణాపూర్, పోలీస్ స్టేషన్లో పరిధిలో, గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, కేసులు నమోదు చేయబడిన 42 మందికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, వంటి కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కేసులు నమోదు చేయడమే కాకుండా, అటువంటి వ్యక్తులలో మార్పులు తీసుకురావడం కోసం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే, డ్రైవర్ నియంత్రణ కోల్పో వచ్చుని, తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం, తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగిస్తూ, ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తూ, మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బాధితులు, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్, పథకం గడువు పొడిగించాలి

- **బెల్లంపల్లి సిపిఐ నాయకుల డిమాండ్.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్, పథకం గడువు పెంచాలని, బెల్లంపల్లి పట్టణ సిపిఐ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు, రాజీవ్ యువ వికాస్ పథకం మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు ముగుస్తుందని, ప్రభుత్వం ప్రకటించగా, యువకులు దరఖాస్తు చేసుకునేందుకు, సైట్ పని చేయడం లేదని, ఫలితంగా యువకులు సకాలంలో దరఖాస్తులు సమర్పించుకోలేక పోతున్నారని, కావున ఈ స్కీము గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త రేషన్ కార్డులు లేని కారణంగా, చాలామంది యువకులు అర్హత కోల్పోతున్నారని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ, రేషన్ కార్డులు ఇవ్వాలని, ఏప్రిల్ నెల నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఎంతోమంది పేదలకు అందేలా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకుల రాజేష్, రత్నం రాజన్న ,బొంకూర్ రామచందర్, గూడెం మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలి.

### బెల్లంపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు టి, మణి రామ్ సింగ్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలని, బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టీ, మనీ రామ్ సింగ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, పట్టణ టిడిపి కార్యాలయలో జెండా ఆవిష్కరణ చేసి, పట్టణంలోని ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు, తన హాయంలో ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాడని, బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, జనత వస్త్రాలు, ఇప్పించారని, మద్యపానం నిషేధం చేసి, మండల పటేల్ పట్వారి వ్యవస్థలకు రద్దు చేశారని, బీసీలకు 33 శాతం రిజర్వేషన్, డ్వాక్రా గ్రూపులు ఏర్పాటుచేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు చేపట్టారని, సింగరేణిలో పరుగు పందెం నిర్వహించి, యువతకు దాదాపు 30 నుండి 40 వేల మంది యువకులకు సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాడని కొనియాడారు. గతంలో ఎన్టీ రామారావు, ప్రవేశపెట్టిన పథకాలు నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం, అమలు చేయలేకపోతున్నదని అన్నారు. తెలంగాణ ప్రజలు కీర్తిశేషులు నందమూరి తారక రావు ఆశయాలను స్మరించుకొని తెలుగుదేశం పార్టీని ఆదరించి, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో గెలిపించాలని, ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సాలిగామసాగర్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, కొత్తూరి నారాయణ, పుల్లూరు పోశం, మేకల రాజయ్య, మాదాసి గోపాల్, బొల్లు సత్యనారాయణ, గైని తిరుపతి, పెండ్యాల శ్రీనివాస్, వెంకటేశ్వర గౌడ్, రామగోని గంగాధర్ గౌడ్, దాగం పోశం, కొత్తపెల్లి సత్యనారాయణ, తివారి, వి, రాములు, ఎస్.కె అజ్గర్ పాష, ఎస్.కె నజీర్ పాషా, బోయ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

### ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

**ఖమ్మం,మార్చి29( వెలుతురు):**
మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

## అంబర్ పేట్ తారా కన్వెన్షన్ లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, మార్చి 29:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తారా కన్వెన్షన్ లోశని వారం నాడు నిర్వహించిన ఇఫ్తార్ విందుకార్య క్రమం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారీగా ముస్లిం లు హాజరు అయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం లకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయం ను గుర్తు చేశారు, అలాగే రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన స్థాయిలో పాలన అందిస్తున్నామని తెలిపారు, ఈ సందర్భం గా ముస్లిం లకు ఎమ్మెల్యే రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## చలో ఢిల్లీ ని విజయవంతం చేద్దాం

**గోడ పత్రిక ను ఆవిష్కరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 29:**
ఏప్రిల్2వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమం సందర్భంగా గోడ పత్రిక ను ఆవిష్కరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు, మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, ఎర్ర శ్రీహరి గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,%జ% శివ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, కాడబోయిన మల్లేశ్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ పోరాట సమితి, కలల్ నర్సింలు గౌడ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం, శ్రీనివాలు అరె తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలో దొంగల బీభత్సం రెండు ఇండ్లలో భారీ చోరీ

- బెల్లంపల్లిలో రెండు ఇళ్లలో దొంగల బీభత్సం, బంగారం, వెండి, నగదు తో పాటు, నాలుగు బైకులు ఎత్తుకెళ్లిన దొంగలు.
- బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ జాగిలాలతో వేట,
- దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేసిన పోలీసులు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29**
బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియా లో, స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దగ్గరి అనుచరుడు, సానా శ్రావణ్, మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుధాకర్, ఇంట్లో శనివారం తెల్లవారుజామున దొంగలు ఇంట్లోకి చొరబడి, విలువైన బంగారు, వెండి, ఆభరణాలతో పాటు, నగదును దోచుకెళ్తూ, ఇండ్ల ముందు పెట్టిన నాలుగు బైకులను సైతం తీసుకెళ్లడం బెల్లంపల్లిలో చర్చనీయాంశమైంది. పోలీసులు, బాధితులు, సాన శ్రావణ్ తెలిపిన వివరాల ప్రకారం, శనివారం తెల్లవారుజామున లేచి చూసేసరికి తలుపులు తెరిచి ఉండగా, అనుమానంతో ఇంట్లో చూడగా, బీరువాలో ఉన్న 200 గ్రాముల బంగారం, కిలోన్నర వెండి, 15వేల రూపాయల నగదును తీసుకెళ్లినట్లు గుర్తించామని, ఇంట్లో ఎలాంటి శబ్దాలు వినిపించకుండా చాకచక్యంగా తలుపులు తెరిచి, దొంగతనం చేసినట్లుగా గుర్తించామని, సుమారు ఉదయం రెండున్నర నుండి మూడు గంటల సమయంలో, దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. శ్రావణ్ ఇంటి పక్కనే ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సుధాకర్ తన కుటుంబ సభ్యులతో ఉంటున్నాడని, వారు శుక్రవారం ఊరు వెళ్లారని, వారి ఇంట్లో కూడా దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు, వారింట్లో ఆరు తులాల బంగారం, లక్ష రూపాయల నగదును తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. జరిగిన సంఘటనను వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఏసీపి రవికుమార్, రూరల్ సిఐ అబ్జలోద్దీన్, రూరల్ ఎస్సై చుంచు రమేష్, టూ టౌన్ ఎస్ఐ, మహేందర్, ఏఎస్ఐ తిరుపతి, వన్ టౌన్ ఎస్ఐ, రాకేష్, వెంటనే పోలీస్ జాగిలాలతో, ఫింగర్ ప్రింట్ నిపుణులతో, వచ్చి విచారణ జరిపి, కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం ప్రత్యేక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు నిర్మించుకున్నారే కానీ, ఆ ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోకపోవడం, విచారించదగ్గ విషయమని, పోలీసులు ప్రతినిత్యం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నప్పటికీ, ఇంకా చాలామంది మా విజ్ఞప్తులను పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా ప్రతి ఒక్కరు వారి వారి కాలనీలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు త్వరగా నిందితులను గుర్తించే అవకాశం ఉంటుందని ఎసిపి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, శ్రావణ్ ఇంటికి వచ్చి, దొంగతనం జరిగిన తీరు అడిగి తెలుసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను కోరారు.

## గ్రామాల దత్తత మన బాధ్యత

### - మంత్రి సీతక్క

**వెలుతురు, ములుగు జిల్లా, మార్చి 29:**
ములుగు జిల్లా గ్రామా దత్తత కార్యక్రమంలో భాగంగా జగన్నపేట & ఇంచెంచెరుపల్లె గ్రామాలను ఓపెంటెక్స్ కార్పొరేట్ సంస్థ నిర్మాణ్ ఎన్జీఓ సారథ్యంలో దత్తత తీసుకుని విద్య, ఉపాధిని లక్ష్యంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలుచేపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మరియు కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో గ్రామాల దత్తత అనేది వినూత్న మార్గం. ఇది గ్రామీణ అభివృద్ధికి ఓ కీలక ముందడుగు పడుతుంది, అయితే ప్రభుత్వం తో కలిసి మారు మూల గ్రామాల అభివృద్ధికి పనిచేయడానికి సిద్ధంగా ఉండే సంస్థ లకు ప్రభుత్వం ఎప్పుడు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు, ములుగు జిల్లాలో ఎన్ జి ఓ సంస్థలు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి కోరారు, ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,












Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com